


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



# భారత రైతులపై ట్రంప్ కత్తి

- జీఎం విత్తనాలు అనుమతించాలని ఒత్తిడి
- టారిఫ్ చర్చల్లో ప్రధాన డిమాండ్
- మోడీ తలొగ్గితే తీవ్ర నష్టం దేశ వ్యవసాయ
- రంగానికి పెనుప్రమాదం
- రైతులపై తీవ్ర ఆర్థిక భారం..

జీఎం విత్తనాలు బేయర్, కోర్టెవా లాంటి అమెరికా బహుళజాతి కంపెనీల పేటెంట్‌ల కింద ఉంటాయి. ఈ కంపెనీలే విత్తన ధరను నిర్ణయిస్తాయి. కాలక్రమేణా భారత విత్తన రంగంపై వీటి గుత్తాధిపత్యం పెరగనుంది. అమెరికాలో 2000-2015 మధ్య విత్తన ధరలను ఏకంగా 700 శాతం పెంచాయి. ఇలాంటి చర్యలు భారత్‌లో చిన్న, సన్నకారు రైతుల నడ్డి విరుస్తాయి. ప్రతీ సీజన్‌లో కొత్త విత్తనాలు కొన వలసి ఉంటుంది. దీంతో రైతులపై భారం పడనుంది. సేంద్రీయ ఎగుమతులు పతనమవు తాయి. వ్యవసాయ రంగం తీవ్ర భారం కానుంది. దీనికి ఉదాహరణ బీటీ పత్తి విత్తనాలే. రైతులు ఖరీదైన పత్తి విత్తనాలు, పురుగుమందుల కోసం అప్పులు చేసి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్న ఘటనలను ఇప్పటికే చూస్తున్నాము.

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్




# డేటా సిటీగా హైదరాబాద్

- ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రాణాలను రక్షించే ప్లాస్మా చికిత్సల అభివృద్ధికి ఐకార్ పునాది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక
- రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఐకార్ బయోలాజిక్స్ కొత్త యూనిట్‌కు సీఎం శంకుస్థాపన



**అక్షర విజేత, హైదరాబాద్:**

రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారడంతో పాటు ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలాజిక్స్ కొత్త యూనిట్‌కు మంగళవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకార్ బయోలాజిక్స్ సంస్థ ప్రాణాలను మెరుగుపరిచే, రక్షించే ప్లాస్మా-ఉత్పన్న చికిత్సలను తయారు చేయడానికి, అభివృద్ధి పరచడానికి పునాది వేసిందని తెలిపారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్, బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలకు దక్కిందని తెలిపారు. ప్రభుత్వా లు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే నిర్ణయాలు ఉన్నాయన్నారు.



# జల జగడం..!

- కేంద్ర జలశక్తి మంత్రి నేతృత్వంలో సమావేశం హాజరుకానున్న తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సీఎంలు
- గోదావరి-బనకచర్లతో పాటు రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై చర్చ

**అక్షర విజేత,ఢిల్లీ:**

కృష్ణా, గోదావరి నదీ బేసిన్‌ల పరిధిలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించేందుకు బుధవారం అపెక్స్ కమిటీ భేటీ జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం జరగనున్న ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే జల వనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. కృష్ణా, గోదావరి నదీ జలాలను వినియోగిస్తూ చేపట్టిన కొత్త ప్రాజెక్టులు, బోర్డుల వర్కింగ్ మాన్యువల్, రెండు బేసిన్‌లలో నీటి వినియోగం, వృథా నీటి వాడకానికి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టులపై అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించనున్నారు.

# భూమికి చేరిన శుభాన్షు



## సురక్షితంగా ల్యాండ్ అయిన డ్రాగన్ గ్రేస్

**అక్షర విజేత, వాషింగ్టన్ :**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా సురక్షితంగా భూమికి చేరుకున్నారు. ఆయనతో పాటు ఆక్సియం 4 మిషన్‌లోని మిగిలిన ముగ్గురు సభ్యులు కూడా కాలిఫోర్నియాలోని శాండియాగో సముద్ర తీరంలో 'డ్రాగన్ గ్రేస్' అంతరిక్ష నౌక నుంచి కిందికి దిగారు. 5.7 కిలోమీటర్ల ఎత్తులో అవరోహణను స్థిరీకరించడానికి డ్రోగ్ పారాచూ ట్‌లను ఉపయోగించారు. దీంతో ల్యాండింగ్ సులభమైంది. ఆ తర్వాత రెండు కిలోమీటర్ల ఎత్తులో ప్రధాన పారాచూట్‌లు తెరుచుకున్నాయి.

# బాడ్సి సబ్ స్టేషన్‌లో ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

- రాణాకుర్దు లో ఈత వన మాహెూత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నియోజవర్గంలోని మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నా య విద్యుత్ లైన్లను సబ్ స్టేషన్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులోనే భాగంగా 33/11 కె.వి విద్యుత్ డిచ్పల్లి నుండి బాడ్సి గ్రామానికి కరెంటు లైన్ ను వేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగ కరమని, పంటలకు ఎలాంటి నష్టం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు.



# గురువుల ముసుగులో కీచకులు

## బెంగళూరులో విద్యార్థినిపై అత్యాచారం

**బెంగళూరు ఒడిశాలో జరిగిన ఘోర సంఘటనను మరువక ముందే కర్ణాటకలో అత్యంత దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడ్డారని, బ్లాక్ మెయిల్ చేశారని కాలేజీ విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఈ ఘటన కర్ణాటకలో తీవ్ర కలకలం రేపింది.**

కర్ణాటకలోని మూడబిద్రిలోని కళాశాల విద్యార్థినిని భౌతికశాస్త్రం బోధించే నరేంద్ర పరిచయం చేసుకున్నాడు. చదువులో సహాయం చేస్తానని.. నోట్స్ బుక్స్ ఇస్తానని పరిచయం చేసుకున్నాడు. అది స్నేహంగా మారింది.

అక్షర విజేత బెంగళూరు

# గురువుల ముసుగులో కీచకులు

దీంతో నరేంద్ర తన స్నేహితుడైన అనూప్ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అత్యాచారం చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోలను బెదిరించి అనూప్ కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ వీడియోలను అడ్డంపెట్టుకుని జీవశాస్త్రం బోధించే సందీప్ కూడా అత్యాచారం చేశాడు. ఇలా ఒకరి తర్వాత ఒకరు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఈ మధ్య వీడియోలను అడ్డంపెట్టుకుని అనూప్.. నిత్యం లైంగిక కోరిక తీర్చాలంటూ వేధిస్తున్నాడు. లేదంటే ఆన్‌లైన్లో పెడతానంటూ బెదిరిస్తున్నాడు. ఇక ఈ బాధను తట్టుకోలేక.. బాధితురాలు తల్లిదండ్రులకు విషయం చెప్పేసింది. దీంతో వారంతా మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో మారతహళ్లి పోలీస్ స్టేషన్‌లో ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇద్దరు లెక్చరర్లు సహా స్నేహితుడు అనూప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

**చదవాలంటే లొంగాల్సిందే!**

నీవు ఇక్కడ చదువు కొనసాగించాలంటే నాకు లైంగిక ప్రయోజనాలు కల్పించాల్సిందే అని డిమాండ్ చేస్తూ వేధించడమే కాక, అలా చేయకపోతే నీ భవిష్యత్తును నాశనం చేస్తానంటూ హెచ్?వోడీ చేస్తున్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన బీఈడీ విద్యార్థిని మృతిచెందింది. ఒడిశాలోని బాలాసోర్‌లో తాను చదువుతున్న కాలేజీ ఆవరణలోనే ఈ నెల 12న యువతి నిప్పంటించుకుంది. మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె సోమవారం రాత్రి మరణించింది.

**ఎలాంటి స్పందన లేకపోడంతో**

20 ఏండ్ల బాధిత యువతి బాలాసోర్‌లోని అటానమస్ కాలేజీలో బీఈడీ చదువుతుంది. ఆమెను తన లైంగిక వాంఛలు తీర్చాలంటూ హెచ్‌వోడీ సమీర్ కుమార్ సాహూ కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఈ నెల 1న అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు కూడా చేసింది. దీనిపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటారని ఆమె ఆశించింది. అయితే కమిటీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు, మిగతా విద్యార్థులు శనివారం (ఈనెల 12న) కాలేజీ గేట్ ముందు ఆందోళన నిర్వహించారు. హఠాత్తుగా బాధిత మహిళ.. ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు పరుగున వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. ఆమెను రక్షించడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి గాయపడ్డాడు. తోటి విద్యార్థులు వారిని దవాఖానకు భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. అయితే బాధితురాలి శరీరం 95 శాతం గాయపడటంతో సోమవారం రాత్రి 11.46 గంటలకు మరణించింది. . ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.

ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి విచారాన్ని వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, వైద్య బృందం అన్ని రకాల మద్దతు అందించినప్పటికీ బాధితురాలిని ప్రాణాలతో కాపాడలేకపోయామని అన్నారు. ఈ కేసులో దోషులందరికి శిక్ష పడుతుందని, దీనిపై తాను వ్యక్తిగతంగా అధికారులకు సూచనలు జారీ చేశానని చెప్పారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వెల్లడించారు.

# డేటా సిటీగా హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని, నూతన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తుందని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తుందని స్పష్టంచేశారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.3లక్షల 28 వేల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునా తన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పారు.2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాబోయే పదేండ్లలో తెలంగాణను1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు ఐకార్ లోగో ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అంతకుముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# భూమికి చేరిన శుభాన్షు

భూమికి దిగిన వెంటనే శుక్లాతో పాటు బృందంలోని ఇతర సభ్యులను నాసా అధికారులు ఆస్పత్రికి తరలించారు. వీరికి రక్తపోటు, హృదయ స్పందన రేటు, ఆక్సిజన్ స్థాయి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించారు. వారి నుంచి క్యాప్సూల్స్‌ను తొలగించడంతో పాటు రక్తపోటు హఠాత్తుగా పడిపోకుండా వారికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇస్తారు. భూమికి చేరిన వెంటనే శుక్లా బృందాన్ని నేరుగా నాసాకు చెందిన జాన్సన్ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతరిక్ష ప్రయాణం చేసి వచ్చిన వ్యోమగాముల కడుపులో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది కాబట్టి ముందుగా ద్రవాహారాన్ని అందిస్తారు. ఆ తర్వాత 6-12 గంటల మధ్య వారి ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పులు రాకపోతే తేలికపాటి ఆహారాన్ని ఇస్తారు. అంతరిక్ష యానం చేసిన వ్యోమగాముల శరీరాలు అనేక మార్పులకు లోనవుతాయి. ఎముకల సాంద్రత తగ్గుతుంది. కండరాలు తాత్కా లికంగా బలాన్ని కోల్పోతాయి. అవయవాల పనితీరుపై ప్రభావం పడుతుంది. అందుకే వ్యోమగాములను వారం రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు.

# బాడ్సి సబ్ స్టేషన్‌లో ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ఈ సందర్భంగా ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక లైను వేయడానికి 28 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. 120 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టమని ధర్పల్లి సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు పంపించామని, డివిజన్ ఏర్పాటు చేసుకొని, వివిధ 12 గ్రామాలకు సబ్ స్టేషన్లు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఉద్యోగులు గతంలో కంటే ఈసారి బాగానే పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు. మోపాల్ మండలంలోని ఠాణాకుర్దు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఏర్పాటుచేసిన ఈత వన మహోత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమహోత్సవంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణ సమస్య ఎదుర్కొంటుందని, భూతాపం పెరిగి వాతావరణంలో సమస్యల లోపిస్తుందని, ఇటువంటి సమస్య రాకుండా ప్రతి కుటుంబం 6 మొక్కలు నాటాలని, సంరక్షించి భావితరాలకు అందించాలని ఆయన అన్నారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు, అర్హత ఉన్నవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టిబడి ఉన్నానని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఎన్ డి సి సి బి వైస్ చైర్మన్ నల్ల శేఖర్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ రాపల్లి రవీందర్ రమేష్ రెడ్డి, ఏ డి ఈ బాలేష్ కుమార్, ఎక్సైజ్ ఈ ఎస్ మల్లారెడ్డి, సిఐ సుస్మిత,ఎస్సై మల్లేష్, మండల అధ్యక్షులు ఎల్లోల సాయ రెడ్డి, గిరిజన కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య రెడ్డి, గంగ ప్రసాద్, అరికెల రాజారెడ్డి, జలంధర్ రెడ్డి, లింగన్న ప్రవీణ్ అధికారులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# భారత రైతులపై ట్రంప్ కత్తి

**భూమి, నీరు విషతుల్యం**

జీఎం పంటలు ఎక్కువ రసాయనాల (హెర్బిసైడ్‌లు) వాడకాన్ని కలిగి ఉంటాయి. అమెరికాలో గ్లైఫోసేట్ వాడకం 28 శాతం పెరిగి మట్టి ఫలదీకరణ శక్తి భారీగా తగ్గిపోయింది. జీఎం పంటల జన్యు కాలుష్యం వల్ల స్థానిక పంటలు దెబ్బతింటాయి. అమెరికాలో హెర్బిసైడ్‌లను తట్టుకునే కలుపు మొక్కలు (సూపర్‌వీడ్స్) ఏర్పడ్డాయి. దీనివల్ల రైతులు మరింత విషపూరిత రసాయనాలను ఉపయోగించాల్సి వస్తుంది. జీఎం పంటలతో వచ్చే రసాయన వాడకం రైతుల ఆరోగ్యాన్ని, మట్టిని, నీటిని విషతుల్యం చేయనున్నాయి. ఇది భవిష్యత్ తరాలకు హాని కలిగిస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజారోగ్యానికి దెబ్బ..**

జీఎం ఆహార పంటలు భారత ఆహారంలోకి ప్రవేశిస్తే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రభావాలు చూపనున్నాయి. అమెరికాలో గ్లైఫోసేట్ వంటి రసాయనాలు క్యాన్సర్‌తో ముడిపడి ఉన్నాయని పలు అధ్యయనాలు గగ్గోలు పెట్టాయి. ఈ పంటల కోసం ఎక్కువ రసాయనాలు వాడటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చర్మ వ్యాధులు, శ్వాసకోస సమస్యలు పెరుగుతాయి. క్యాన్సర్, ఊబకాయం, మధుమేహం, వంధ్యత్వం వంటి సమస్యలకు దారితీయవచ్చు. స్థూలంగా ప్రజారోగ్యం దెబ్బ తిననుంది. జన్యు కాలుష్యం సేంద్రీయ పంటలను కలుషితం చేస్తుందని అమెరికా అనుభవాలే చెబుతున్నాయి.

**అమెరికా ప్రధాన డిమాండ్లు..**

-భారత్‌లో జీఎం విత్తనాలు, పంటలను అనుమతించాలి.
-యూఎస్ ఆటోమొబైల్, స్టీల్ రంగాలపై టారిఫ్‌లను తగ్గించాలి.
-ఔషధ రంగంలో నియంత్రణలను సరళీకరించాలి.
-వాణిజ్య ఒప్పందాలను త్వరగా ఖరారు చేయాలి.
-భారత్ సహా బ్రిక్స్ దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధింపు.
-అమెరికా ఇతర ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలి.

భారత వ్యవసాయ రంగం ప్రమాదంలో పడుతోంది. మన రైతులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కత్తి వేలాడుతోంది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న టారిఫ్ చర్చల నేపథ్యంలో జన్యుమార్పిడి(జెనిటిక్ మాడిఫైడ్ (జీఎం)) విత్తనాలను భారత్‌లోకి అనుమతించాలని అమెరికా తీవ్ర ఒత్తిడి చేస్తోంది. వ్యవసాయం సహా ఫార్మాస్యూటికల్, ఆటోమొబైల్స్, స్టీల్ రంగాల సుంకాలపై ప్రధాన సంప్రదింపులు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో జీఎం విత్తనాలపైనే తీవ్ర చర్చ జరుగుతుందని తెలుస్తోంది. ఈ తాత్కాలిక వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలను తాకట్టు పెడితే ఇక్కడి వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడనుంది. మొక్కజొన్న, సోయాబీన్ జీఎం విత్తనాలను అనుమతించాలని అమెరికా పట్టుబడు తోంది. భారత్‌లో పత్తి మినహా ఈ తరహా పంటలకు ఇప్పటి వరకు అనుమతి లేదు. ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ, పోలాండ్, హంగరీ, భూటాన్, టర్కీ, సౌదీ అరేబియా, అనేక యూరప్ దేశాలు జీఎం పంటల సాగు, దిగుమతులను నిషేధించాయి. భారత్‌లో జీఎం పంట లను నియంత్రించే జన్యు ఇంజనీరింగ్ మూల్యాంకన కమిటీ (జీఈఏసీ) కఠిన పరీక్షలను అనుసరిస్తుంది. అమెరికా ఒత్తిడి వల్ల ఈ నియంత్రణలు సడలిస్తే ఆహార భద్రత, పర్యావరణ రక్షణకు ప్రమాదం ఏర్పడనుంది.

**వాషింగ్టన్‌కు భారత బృందం**

భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ బృందం సోమవారం వాషింగ్టన్ చేరుకుంది. డోనాల్డ్ ట్రంప్ సుంకాల గడువు ఆగస్టు 1 సమీపిస్తోండటంతో టారిఫ్‌లపై స్పష్టత కోసం నాలుగు రోజుల పాటు ఈ సంప్రదింపులు జరగనున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం, సుంకాలు, వాణిజ్య అడ్డంకులపై చర్చించడం ఈ సమావేశాల లక్ష్యమని అధికారులు చెబుతున్నారు.

**ప్రమాదంలో సాంప్రదాయ వ్యవసాయం**

అమెరికా జీఎం పంటలతో మట్టి, జీవవైవిధ్యం దెబ్బతిననుంది. పురుగుమందుల ప్రభావం, దీర్ఘకాలిక వ్యాధులపై ఆందోళనలు ఉన్నాయి. యూఎస్ పేటెంట్‌లతో రైతులు తమ స్వేచ్ఛను కోల్పోనున్నారు. భారత సాంప్రదాయ వ్యవసాయం ప్రమాదంలో పడనుంది. సేంద్రీయ వ్యవసాయం పూర్తిగా దెబ్బతిననుంది. భారత్‌లోని మొక్కజొన్న, సోయాబీన్ వంటి సంప్రదాయ పంటలు పూర్తిగా కనుమరుగవుతాయి. జీఎం పంటలు యూఎస్ కంపెనీలపై ఆధారపడేలా చేస్తాయి. దీనివల్ల రైతుల స్థానిక విత్తనాలు, సేంద్రీయ పద్ధతులు లాంటి సంప్రదాయ వ్యవసాయ జ్ఞానం క్రమంగా కనుమరుగవుతుంది. వీటి వల్ల ఇప్పటికే అమెరికాలో రైతులు సాంప్రదాయ నైపుణ్యాలను కోల్పోయారు. ఇది భారతీయ



రైతులకూ జరిగే ప్రమాదం ఉంది. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానిక విత్తనాలను భద్రపరచడం, సేంద్రీయ వ్యవసాయం కనుమరుగు కావడంతో తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**క్రమంగా అమెరికాకు దాసోహం..**

జీఎం విత్తనాలు పేటెంట్‌ల ద్వారా అమెరికా కంపెనీల ఆధీనంలో ఉంటాయి. ఇవి భారత రైతుల నుంచి విత్తన ధరలు, రాయల్టీల ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తాయి. క్రమంగా భారత వ్యవసాయ రంగంపై అమెరికా ఆధిపత్యం పెరుగుతుంది. ఈ బయోపైరసీ పంటలు అమెరికా కంపెనీలకు లాభం చేకూర్చి, రైతులను దోపిడీ చేస్తాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది 2024లో భారత్‌కు అమెరికా 1.5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13వేల కోట్లు) విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసింది. ఈ ఎగుమతులను బహుళ రెట్లు పెంచుకోవడానికి వీలుగా జీఎం విత్తనాలను అనుమతించాలని పట్టుబడుతోంది. అమెరికా ఒత్తిడి వల్ల జీఎం విత్తనాలకు అనుమతులిస్తే భారత ఆహార భద్రత, పర్యావరణ రక్షణకు ప్రమా దం ఏర్పడటంతో పాటుగా భారత వాణిజ్య లోటు అమాంతం పెరగనుంది.

# జల జగడం..!

కాగా% గోదావరి-బనకచర్లకు అనుమతివ్వాలని ఏపీ ప్రభుత్వం పట్టుబడుతోంది. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో గతనెల 19న కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎక్స్ పర్ట్స్ అప్రైజల్ కమిటీ(ఈఏసీ) భేటీలో బనకచర్ల అంశంపై చర్చించారు. అయితే ఈ ప్రాజెక్ట్‌పై కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు రాలేదు. దీంతో చంద్రబాబు నాయుడు ఎలాగైనా అనుమతులు తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. ఇదిలా ఉండగా%ొ% ఆంధ్రప్రదేశ్ చేపట్టే గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌ను తొలి నుంచి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌తో ఎగువ రాష్ట్రమైన తెలంగాణ తీవ్ర అన్యాయం జరుగుతోన్న విషయాన్ని ఇప్పటికే పలు పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జూన్ 19, మార్చి 3 తేదీల్లో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం త్వరలో అపెక్స్ కమిటీ భేటీ నిర్వహిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే బుధవారం అపెక్స్ కౌన్సిల్ భేటీ కానుంది.

**తెలంగాణ అభ్యంతరం**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోంది. ఇదే విషయాన్ని కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు కంప్లైంట్ చేసింది. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి లేదని పేర్కొంది. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వని విషయాన్ని కేంద్రానికి గుర్తు చేసింది. ప్రధానంగా కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని తెలంగాణ డిమాండ్. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే తేల్చి చెప్పింది. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఏపీకి 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిన విషయాన్ని కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే తెలిపారు. ఏండ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకు పోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణానది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలని పట్టుబడుతోంది.

**ట్రిబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయండి**

శాశ్వత సమస్య అయిన కృష్ణా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యూనల్ వ్యవహారంలో విచారణను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ కోరుతోంది. అలాగే ముచ్చిమర్రి నుంచి ఏపీ తరలిస్తోన్న నీటిని ఆపాలని, నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి 10 వేల క్యూసెక్‌లను ఏపీ తీసుకుపోతోన్న వైఖరిని తప్పుబడుతోంది. మరీ ముఖ్యంగా కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్‌తో పాటు ఇతర పాయింట్లలో టెలిమెట్రీ పరికరాలు వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకయ్యే ఖర్చులో అవసరమైతే తెలంగాణ, ఏపీ ఇద్దరి వాటాను తెలంగాణనే భరించేందుకు సిద్ధమని ఇప్పటికే స్పష్టం చేసింది. అందువల్ల వెంటనే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలని, దీంతో అక్యురేట్ మెజర్‌మెంట్స్ వస్తాయని కేంద్రాన్ని కోరుతోంది. ఇక తెలంగాణకు కీలకమైన పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతోంది.

# ప్రభుత్వ హాస్పిటల్స్ సమస్యలపై కలెక్టర్‌కు ఐద్వా వినతి

**-జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ 75 నుంచి 150కి పెంచాలి**
**-6 పడకల దవాఖానలను 50 బెడ్స్‌కు విస్తరించాలి**
**-ఆసుపత్రుల్లో సరిపడా డాక్టర్లు, ఇతర సిబ్బందిని నియమించాలని డిమాండ్**



**అక్షర విజేత ఖమ్మం కలెక్టరేట్:ఽ-**

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), ఖమ్మం జిల్లా కమిటీ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి కలెక్టరేట్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సమస్యలపై ఓ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీనిలో భాగంగా 12 పి.హెచ్.సి.లు, 4 సబ్ సెంటర్స్, 2 ఏరియా హాస్పిటల్స్ ను ప్రత్యక్షంగా సందర్శించామని..ఆయా ఆసుపత్రిల్లోని సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో బెడ్స్ కొరత చాలా తీవ్రంగా ఉన్నదని, 150 పడకలు అవసరం ఉండగా ప్రస్తుతం 75 మాత్రమే ఉన్నాయని తెలిపింది. సరిపడా లేకపోవడంతో ఒక్కో బెడ్ పై ఇద్దరు చొప్పున పేషెంట్లు పడుకుంటున్న దుస్థితి ఉందని పేర్కొంది. కొన్ని సందర్భాల్లో బెడ్స్ సరిపోకపోవడంతో కింద కూడా పడుకుంటున్నారని తెలిపింది. జిల్లా ఆసుపత్రిలో లాపరోస్కోపి సెంటర్ లేదు, ఒక్కరే పర్మినెంట్ డాక్టర్ ఉన్నారని, తక్షణమే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి కోరింది. శానిటరీ సిబ్బంది కూడా లేకపోవడం వలన ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపింది. సర్వే చేసిన అన్ని సెంటర్స్ లో సరిపడా డాక్టర్స్ లేరని, వైద్య పరికరాలు లేవని, మంచినీటి సౌకర్యం, బాత్రూమ్స్ లేవని తక్షణమే పర్మనెంట్ డాక్టర్స్, ఇతర వైద్య సిబ్బందితో పాటు అన్ని సెంటర్స్ 6 పడకల ఆసుపత్రులుగానే ఉన్నాయని.. తక్షణమే వీటిని 50 పడకలకు పెంచాలని కోరింది. నేలకొండపల్లి, వైరా రూరల్, పాలడుగులో ఆసుపత్రి బిల్డింగులు శిథిలావస్తలో ఉన్నాయని, మేడేపల్లి, వెంకటాపురం, ముదిగొండ, వల్లభిలలో అద్దె భవనాలలో ఆసుపత్రులు నడుస్తున్నాయని, అన్ని ఆసుపత్రులకు సొంత భవనాలు నిర్మించాలని, మధిర సబ్ సెంటర్ ఆసుపత్రికి ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, విష కీటకాలు చేరుతున్నాయని.. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసింది. కారేపల్లి, తల్లాడ మండలాల జనాభా 50 నుండి 60 వేల వరకు ఉందని, ఇక్కడ కేవలం ఒక్కో పి.హెచ్.సి. మాత్రమే ఉన్నాయని, వీటిని 2 పి.హెచ్.సి.లకు పెంచాలని కోరింది. జనాభా ప్రాతిపదికన అన్ని మండలాల్లో పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం టౌన్ రిక్కాబజార్ బస్తీ దవాఖానలో ఎటువంటి సౌకర్యాలు లేవని, వైద్యులు ఏ సమయంలో ఉంటారో ఎటువంటి సమాచారం ఉండటం లేదని, హవేలీ మండల సబ్ సెంటర్లో 15 ఏళ్లుగా కరెంటు లేకపోవడంతో పేషెంట్స్, డాక్టర్స్, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూర్చోవడానికి బల్లలు కూడా లేని దుస్థితి ఉందని ఐద్వా పేర్కొంది. ఆస్పత్రుల్లోని సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించిన వారిలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు మెహరున్నీసాబేగం, జిల్లా కమిటీ సభ్యులు బాగం అజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశం..!



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

మంగళవారం రోజున ఎనుమాముల మార్కెట్ వరంగల్ లో ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యాచరణ లో భాగంగా రైతాంగానికి, రైతులకు, రైతుకులీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచే అంశాలతో పాటు వ్యవసాయ మార్కెట్లో చేసిన, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పరకాల చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ములుగు చైర్మన్ రేగ కళ్యాణి జనగాం చైర్మన్ బనుక శివరాజ్ ఘనపురం చైర్మన్ జే లావణ్య ,కేసముద్రం చైర్మన్ గంట సంజీవ రెడ్డి ,నెక్కొండ చైర్మన్ రావుల హరీశ్ రెడ్డి చేర్యాల చైర్మన్ నల్ల నాగుల శ్వేత వర్ధన్నపేట చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల త్వరగా పూర్తి చేయాలి ఎస్ఎఫ్ఐ..!



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**


హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో మంగళవారం రోజు ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడుబొచ్చు కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.విద్యార్థులు చదువుకుందామని కాలేజీకి వస్తే రూమ్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాణ్యతగా నిర్మించి త్వరగా పూర్తిచేయలన్నారు.స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాంట్రాక్టర్కు చెప్పి బిల్డింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.సరైన సదుపాయలేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బిల్డింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్ మహేష్ విజయ్ అరుణ్ సాయి కృష్ణ పాల్గొన్నారు.




## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్..

-బీసీల పట్ల కాంగ్రెస్ సర్కార్ మొసలి కన్నీరు
-కాంగ్రెస్ సర్కార్. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప

**అక్షరవిజేత,టేక్మాల్ :**



బీసీలకు 42 శాతం కోటాకు చట్టబద్ధత కల్పించకుండా ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ నిర్ణయం ఒక డ్రామా అని మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. ఈసందర్భం గా మంగళవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. ఆర్డినెన్సే పరిష్కారమైతే, అసెంబ్లీ తీర్మానమెందుకు చేశారని అన్నారు. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది"ని అన్నారు.రాష్ట్రపతికి బిల్లును పంపి తెలంగాణ రాష్ట్రంలో ఆర్డినెన్స్ అంటూ డ్రామా మొదలుపెట్టారని అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. బీసీలకు 42శాతం కోటా అమలు చేయాలంటే రిజర్వేషన్ల మొత్తం 50శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి ఉన్నది. దాన్ని దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ లో చేర్చి, రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నది. కేంద్రంపై ఒత్తిడి తేకుండా, ఆర్డినెన్స్ అని కొత్త డ్రామా స్టార్ట్ చేసింది. ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు అని కాంగ్రెస్ సర్కార్ అని ఆయన నిలదీసారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రులకు పాలాభిషేకం చేసిన హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్

**అక్షర విజేత కమలాపూర్**

కమలాపూర్ మండల కేంద్రంలో హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా నాయకుడు ప్రజా బంధు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ వోడితలా ప్రణవ్ బాబు ఈరోజు కాంగ్రెస్ ప్రజా పాలన భాగంగా 5 లక్షల మందికి రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది దానికి గాను ఈరోజు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి నినాదాలు చేయడం జరిగినది. గత ప్రభుత్వం టిఆర్ఎస్ పరిపాలనలో పది సంవత్సరాలుగా ఒకరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదు కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో ఈరోజు మరి ఐదు లక్షల మందికి రేషన్ కార్డులకు ఇవ్వడం ద్వారా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునే అవకాశం మరియు కులగన ఆధారంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించడం జరిగింది మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరుస్తూ రానున్న సర్పంచ్ ఎలక్షన్ లో గాని ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ లో గాని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వొడితల ప్రణవ్ బాబు నాయకత్వాన్ని బలపరుస్తారని ప్రజలు నమ్మకంతో ఉన్నారని కోరుకుంటున్నాను అని దర్మల శ్రీకాంత్ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి బిక్షపతి, మౌటం కుమారస్వామి ,మాట్ల రమేష్,తడక శ్రీకాంత్ , కెత్త రవి , బొల్లం రాజిరెడ్డి, డాన్ తిరుపతి రెడ్డి, ఇనగాల బిక్షపతి,వాసాల శ్రీనివాస్,వ్యవసాయక మార్కెట్ డైరెక్టర్లు, ఆకనపల్లి బిక్షపతి , సముద్రాల కృష్ణ , లింగయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, పైసా శరత్, మండల యువజన శాఖ వైస్ ప్రెసిడెంట్ చేరాలా రోహిత్ . ఎంబడి తేజ, ప్రధాన కార్యదర్శి గాలిబ్ నవీన్ ,కార్యదర్శి ఎండి ఆసిఫ్ , మారేపల్లి సత్యపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరశురాములు, యుగేందర్ ,



బండి కుమారస్వామి,చంద్రమౌళి, కనగంటి కుమారస్వామి, శనిగరపు రమేష్ ,మొగులయ్య, రమేష్, శోభన్, కుమార్, తిరుపతి గౌడ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది..

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మండల కార్యదర్శి ఎన్నిక...



**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ మండలం కార్యదర్శి గా బి.వెంకటయ్యను సామజిక వేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని గ్రామాల్లో బిసి కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ బిసిల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా దూరు యాకయ్య ఎన్నిక

**అక్షర విజేత నర్సింహులపేట**





మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడి ఎన్నికలు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముస లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో యూనియన్ సభ్యులు నిర్వహిం చగా దూరు యాకయ్య అధ్యక్షు డిగా, ఉపాధ్యక్షుడిగా రేఖ కిషోర్, ప్రధాన కార్యదర్శిగా సమ్మెట రమేష్, కోశాధికారిగా ఏర్పుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా ఎస్.కె మైపాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, యూనియన్ పెద్దలు తెలిపారు, అనంతరం నూతన కమిటీతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆటో యూనియన్ సమస్యల పరిష్కారానికై నాసహాయశక్తుల శక్తి వంచన లేకుండా పనిచేస్తానని,నా ఎన్నికకు సహకరించిన యూనియన్ పెద్దలకు,సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నికల ప్రక్రియలో ఆటోయూనియన్ సభ్యులు బండపల్లి రవి, కొండబత్తిని రమేష్, బత్తుల రమేష్, ఎం.డి అమ్జద్, సమ్మెట శ్రీను, సురేష్, అంకం రామకృష్ణ, దూరు భాష, శ్రీను, ధర్మారపు బాబు, మేకల సుధాకర్, ఎల్లావుల శేఖర్ మొదలగువారు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం

సమావేశంలో పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

**అక్షర విజేత కృష్ణ**



ఉమ్మడి కృష్ణ మరియు మాగనూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్,మోనేష్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, చిట్టెం సుచరిత రెడ్డి పాల్గొంటున్నారని అన్నారు. ఇట్టి విస్తృత స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని ముడుమాల్ గ్రామంలో నిర్వహిస్తా మని అన్నారు. ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

## భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

-చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్.
-రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ.




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించ నున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా బ్యాంకు రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందిన ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాలు.

-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా లోని మహిళా స్వయం సహాయక సంఘాల కు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 -2024 నకు గాను పొందిన రూ. 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు రూ. 8.97 కోట్ల రూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ. 1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా నూతన ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణం ప్రారంభం





**అక్షరవిజేత,టేక్మాల్ :**

యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకుని మరో నలుగురికి ఉపాధి కల్పించే దిశగా యువత ముందడుగు వేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు.టేక్మాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు,మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ మజాహర్ నెలకొల్పిన ఫోటో ఫన్ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రెస్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదరరాజనర్సింహ, త్రిష్మమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని వాటి ద్వారా మరో నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించవచ్చున్నారు.చిన్న వయసు నుంచే మజాహర్ ఫోటో గ్రఫీలో రాణిస్తూ తనతోపాటు మరికొంత మందికి ఉపాధిని కల్పించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా రాజకీయాల్లో సైతం చురుకుగా ఉంటూ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తిగా మజహర్ చిన్న వయసులోనే జిల్లా స్థాయిలో పదవులను పొందడమే కాకుండా పది మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు.డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకులు షేక్ బాబా, ఆసీఫ్, మాజీ జడ్పీటీసీ సరోజ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు యూసూఫ్, కిషోర్, గంపల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఉన్నారు.

# కంటోన్మెంట్ సమస్యలపై చర్చ

## నాలాల విస్తరణ, చెరువుల అభివృద్ధికి ఈటల డిమాండ్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్యాలయంలో సాధారణ బోర్డు సమావేశం జరిగింది. కంటోన్మెంట్ బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్, సీఈవో మధుకర్ నాయక్ నామినేటర్ సభ్యురాలు భానుక నర్మదా పాల్గొన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల మూలంగా కోల్పోయిన భూములకు పరిహారంగా 303 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిన నేపథ్యంలో కంటోన్మెంట్ అభివృద్ధికి కేటాయించే పలు అంశాలపై బోర్డు సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో వర్షాకాల నేపథ్యంలో ముంపునకు గురవుతున్న ప్రాంతాలు, కాలనీల సమస్యలను తీర్చేందుకు 303 కోట్ల బడ్జెట్ లో ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయింపులు చేయాలని అన్నారు. నాలాల విస్తరణతో పాటు సివరేజ్, భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరినట్టు తెలిపారు. రామన్న కుంట చెరువుతోపాటు కంటోన్మెంట్లోని ఇతర చెరువులలో సుందరీకరణ పనులు చేపట్టి వాకింగ్ ట్రాక్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడే విధంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూముల విషయంలో కంటోన్మెంట్ బోర్డు అనుమతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడికి నిరసన తెలిపిన కాగజ్ నగర్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం జరిగిన తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ వెంటనే దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపినకాగజ్ నగర్ పట్టణ రిజిస్టర్డ్ ప్రింట్ . ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విచక్షణారహితంగా జాగృతి అనుచరులు మీడియా మిత్రులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు రాజకీయ ప్రోత్బలంతో ఇటువంటి దాడులకు పాల్పడితే ముందు ముందు చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు వెంటనే ప్రభుత్వం స్పందించి దాడి చేసిన జాగృతి అనుచరుల పై కఠిన శిక్షలు తీసుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లవి వడ్నాల వెంకన్న ఈర్ల సతీష్ ఆంజనేయులు వెంకటేష్ కడారి శ్రీనివాస్ మహమ్మద్ పాషా శశి దుర్గం నిరంజన్ ఫయాజ్ తదితర విలేకరులు పాల్గొన్నారు.

# పొలాలకు అక్రమ దారి ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు



**అక్షర విజేత, తాండూరు**

అడవి భూమిలో అక్రమంగా పొలాలు సాగు చేయడమే కాకుండా వారి పొలాలకు వెళ్లడానికి అక్రమంగా దారి ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధారూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని రాస్నం గ్రామంలోని సర్వేనెంబర్ 33, 152 లోగల భూములలోనికి వెళ్లేందుకు అక్రమంగా దారి ఏర్పాటు చేసుకున్నారన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆ దారి మధ్యలో కందకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరూ కూడా అడవిలోనికి ప్రవేశించి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడవద్దన్నారు. పర్యావరణాన్ని నాశనం చేస్తూ ఉంటే చూస్తూ సహించబోమన్నారు. మట్టిని చదును చేసి దారిని ఏర్పాటు చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాస్నం గ్రామంలో చాలామంది అసైన్మెంట్ పట్టాలని చెబుతూ సర్వేనెంబర్ 24, 152, 167 లో ఉన్న అడవి భూమిని అక్రమంగా సాగు చేయుచు ప్రతి సంవత్సరం వారి యొక్క సాగును ఎక్కువ విస్తీర్ణం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా వారు చదును చేస్తున్న భూమికి సంబంధించిన అసైన్మెంట్ ప్రొసీడింగ్ కాపీలను చూపడం లేదన్నారు. మరి కొంతమంది ఎటువంటి అసైన్మెంట్ లేకున్నా అక్రమ సాగుకు పాల్పడుతున్నారన్నారు. ఇలా సాగు చేస్తున్న వారు స్వచ్ఛందంగా భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని కోరుతున్నామన్నారు. లేనిచో చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వడంతో పాటు అడవి భూమిని స్వాధీనం చేసుకుంటామన్నారు. గ్రామ ప్రజలు అడవి అధికారులకు సహకరించి అడవి భూములను కాపాడేందుకు ముందుకు వచ్చి అడవి, వన్యప్రాణుల అభివృద్ధికి తోడ్పాటు నందించవలసిందిగా కోరుతున్నామన్నారు.పీహెచ్ 15యాలాల01: పొలాలకు అక్రమంగా నిర్మించిన దారిని తొలగిస్తూ కందకం ఏర్పాటు చేస్తున్న దారూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్

# మందులతో ఆరునెలల్లో టీబీ నయం




**అక్షర విజేత, తాండూరు**

టీబీ లక్షణాలతో బాధపడుతున్న వారు ఆరు నెలల పాటు మందులను క్రమం తప్పకుండా వాడి నయం చేసుకోవచ్చని యాలాల మండల వైద్యాధికారి డాక్టర్ రూబియా నాజ్ అన్నారు. మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా యాలాల మండల పరిధిలోని పగిడ్యాల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం(ఉప కేంద్రం) గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీబీ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 125 మందికి స్క్రీనింగ్ చేసి 43 మందికి టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న వారు క్రమం తప్ప కుండా మందులను వాడి ఆరు నెలల్లో పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, డయాలసిస్ చేయించుకున్న వారికి, పొగాకు తాగుతున్న వారికి టీబీ వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉందన్నారు. పై లక్షణాలు ఎవరికైనా ఉన్నట్టు గమనిస్తే వెంటనే వైద్యుని సంప్రదించి స్పూటం పరీక్షలు చేసుకోవాలన్నారు. సిహెచ్ఓ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ... టీబీ నిర్ధారణ జరిగితే అలాంటివారు ఆరు నెలల పాటు ప్రభుత్వం అందించే ఉచిత మందులను వాడి నయం చేసుకోవచ్చున్నారు. అలాంటి వారికోసం పౌష్టికాహార నిమిత్తం ఆరునెలపాటు ప్రతినెల రూ. 1000 పేషంట్ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ విజయ సుశీల, సూపర్వైజర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.పీహెచ్ 15యాలాల03: యాలాల మండలం పగిడ్యాల గ్రామంలో టీబీ స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తున్న మండల వైద్యాధికారిణి డాక్టర్ రుబియా నాజ్

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**పేకాట ఆడుతున్న నలుగురు అదుపులోకి తీసుకున్న**
**టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**
**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ఆసిఫాబాద్ లోని బుందల్ ఘాట్ బ్రిడ్జి దగ్గర పేకాట ఆడుతున్నట్టు ఖచ్చిత సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు ఈ దాడిలో నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకోగా ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు నిందితుల నుండి ?6,800 నగదు 52 పేకాట కార్డ్స్,మూడు స్మార్ట్ మొబైల్స్1 కోమ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు

**నిందితుల వివరాలు**

1. బొట్టుపల్లి పురుషోత్తం తండ్రి :బాపు,వయసు 35 సం. మోతుగూడఆసిఫాబాద్
2. ఉడుతల భీమయ్య తండ్రి :బంగారి వయస్సు :56 సం. కమన,వాంకిడి
3. ఇమ్రాన్ ఖాన్ తండ్రి: అష్రఫ్ ఖాన్ వయస్సు :30 సం. కసబ్ వాడ ఆసిఫాబాద్
4. గౌస్ సిద్ధికి తండ్రి: ఆలీబాబా వయస్సు :22 సం. సందీప్ నగర్ ఆసిఫాబాద్

ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కానిస్టేబుల్స్ దేవేందర్ సంజీవ్ స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు పేకాట వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ గ హెచ్చరించారు ఎవరైనా పేకాట మట్కా జూదం లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించిన నిషేధిత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు సేవించిన సరఫరా చేసిన స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 ద్వారా లేదా 8712670551 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని వివరాలు తెలిపిన వారి విషయాలు గోప్యం గా ఉంచబడతాయని ఎస్పీ అన్నారు.

# శ్రీగణేష్ ఫౌండేషన్ తరఫున మెంటల్లీ ఛాలెంజ్డ్ పిల్లలకు స్పీచ్ థెరపీ మెటీరియల్ పంపిణీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

శ్రీగణేష్ ఫౌండేషన్ ఫౌండేషన్ ద్వారా మంగళవారం వార్డు 5 వాసవీ నగర్, కాకా గూడ లోని పామెన్ కాప్ మెంటల్లీ ఛాలెంజ్డ్ ( మంద బుద్ధి) పిల్లలకు స్పీచ్ థెరపీ కి సంబంధించిన మెటీరియల్ ను శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో అందజేసి, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేయించారు. అనంతరం శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ మాట్లాడుతూ శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ఇలాంటి పిల్లలను చూసినప్పుడు వారికి తాము ఏమైనా సహాయం చేయగలనేమో అని ఆలోచించి ఫౌండేషన్ ద్వారా వారికి స్పీచ్ థెరపీకి సంబంధించిన మెటీరియల్ ను అందజేశామని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎటువంటి అవసరం వచ్చినా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# వెంకటేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రానికి చెందిన పశుల వెంకటేష్ ముదిరాజ్ (హెడ్ కానిస్టేబుల్) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం మంచాల గ్రామానికి విచ్చేసి వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక మంచి క్రికెటర్ ను కోల్పోవడం చాలా బాధాకర విషయం అన్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఆత్మీయుడుగా ఉండేవారు, కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం తీరనిలోటు అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మాజీ ఎంపిటిసి ఎడ్మ నరేందర్ రెడ్డి, నాయకులు మహేష్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, శివ గౌడ్, మధు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రికెట్ క్రీడాకారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షం కురవాలని కప్పతల్లి ఆట ఆడిన గణపురం గ్రామ రైతులు



## గ్రామోత్సవంగా కప్పతల్లి ఆట



అక్షరవిజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఉదయం 6:00 గంటలకు వర్షాలు సమృద్ధిగా పడాలని వరుణ దేవుని పూజాకార్యక్రమంనిర్వహించారు. అనంతరం వర్షాలు బాగా కురవాలని సమృద్ధిగా పంటలు పండాలని గణపురం గ్రామ రైతులు కప్పతల్లి ఆటను యువకులతో కలిసి గణపురం పురవీధులలో శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామిని డప్పు సప్పులతో, బింద నిండా నీరుతో వరుణదేవుని పూజిస్తూ వర్షాలు బాగా కురవాలని గణపురం పెద్దలు కప్పతల్లి ఆటను గ్రామోత్సవంగా గణపురం పురవీధులలో ఊరేగింపుగా మొదట గ్రామ దేవతలు భూలక్ష్మి అమ్మవారికి అభిషేకం నిర్వహించి, తదుపరి పోచమ్మ తల్లికిఅభిషేకంనిర్వహించి కప్పతల్లిఆటగణపసముద్రంచెరువుకట్టపైగల దక్షిణముఖఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగించి మరల రామాలయంవరకుకప్పతల్లి ఆటను కొనసాగించారు. ఈపూజాకార్యక్రమంలో శ్రీరామ భక్తులు, ప్రజలు, రైతులు, మహిళలు సంతోషంగా పాల్గొని వర్షాలు సమృద్ధిగా పడిపంటదిగుబడిసమృద్ధిగా ఉండాలని వరుణ దేవునికి పూజలు నిర్వహించారు.

## మహిళా అదృశ్యం కేసు నమోదు..

అక్షర విజేత, పెద్దశంకరపేట్:



పీర్ల పండుగ కని స్వగ్రామానికి వచ్చిన మహిళ తన కూతురితో సహా అదృశ్యమైన ఘటన పెద్ద శంకరంపేట కేంద్రంలో చోటుచేసుకుంది.. ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన చిల్లపల్లి రేణుక భర్త సాయిలు తన కూతురు మయూరి తో కలిసి గ్రామంలో ఆరో తేదీన జరిగిన పీర్ల పండుగ కోసమని శంకరంపేట గ్రామానికి రాగా 9వ తేదీ నాడు తమ పని చేస్తున్న హైదరాబాదుకు ముగ్గురు బయలుదేరి వెళ్లారు.. భర్త సాయిలు అత్తయిన బండారు భూదెమ్మ కు ఫోన్ చేసి మీ కూతురు రేణుక పాప మయూరి ఇద్దరు కనబడటం లేదని తెలుపగా కూతురు రేణుక మనవరాలు మయూరి కోసం అత్త బూదెమ్మ తనకు తెలిసిన వారి దగ్గర చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికి నా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో మంగళవారం పెద్ద శంకరంపేట పోలీసులను ఆశ్రయించిందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు పాఠశాలలను సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డిసందర్శించారు. ఈ సందర్భం గా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి అడిగి తెలుసు కోవటం జరిగిందని,అన్ని గ్రామాల్లో కూడా మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.ముఖ్యంగా రెండు మూడు నెలలుగా బిల్లులు రావడం లేదని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 9వ 10వ తరగతిలో విద్యార్థులకు గుడ్డు చార్జీలు ఇవ్వడం లేదు.ఈ పరిస్థితిలో వంట కార్మికులు ప్రతి వారము కనీసము పిల్లలు ఎక్కువ ఉన్నచోట 1500 రూపాయల వరకు నష్టపోవుచు న్నారు.అలాగే మార్కెట్లో ఉన్న ధరలకు ప్రభుత్వం ఇచ్చే ధరలకు పొంతన లేకుండా ఉంది అన్నారు.అలాగే వంట సామాగ్రి గా కట్టెలకు బదులు గ్యాస్ వాడాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు చెప్తున్నారు.కానీ వాటిని సమకూర్చడం వారి బాధ్యత కాదు అని అంటున్నారు. ఒకవైపు మూడు నెలలు బిల్లులు ఇవ్వడంలో ఆలస్యం చేస్తూ మరోవైపు సరియైన రేట్లు కూడా ఇవ్వకపోవడం వల్ల వంట కార్మికులు అప్పుల పాలు అయితున్నారు అని ఆన్నారు.ప్రభుత్వము వాస్తవాల్ని గుర్తించి మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయుటకు నెలవారి బిల్లులు చెల్లించాలని అదేవిధంగా 9వ,10వ తరగతుల వారికి కూడా గుడ్డు విలువ చెల్లించాలని కోరరు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో తగు నిర్ణయం తీసుకోవాలని అటు పిల్లలకు మరోవైపు వంట కార్మికులకు న్యాయం చేయాలని,ప్రస్తుతమిస్తున్న ఒక పిల్లవాడికిచ్చే చార్జిని పెంచాలని వంట కార్మికులకు కూడా కనీస హక్కులు కల్పించాలని,వారు చేసే పని నిప్పుతో కాబట్టి వారికి ప్రమాద బీమా కల్పించాలని,వారికి ఇస్తున్న భృతి 5వేలకు పెంచాలని బట్టు దయానంద రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమాజాన్ని మార్చే శక్తి మీడియాకే ఉంది

పక్షపాతం వహించకుండా వాస్తవాలను బయటకు తీసుకురావాలి
చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకోరావాలని చేవెళ్ల పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నార . మంగళ వారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ, ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తల తో కూడా సమాజాంలో మార్పు తీసుకురావొచ్చన్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయా లను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు.దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని,భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియా వర్క్ షాప్కు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, పీఐబి డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిఏసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విధ్యాదర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లాలోని మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఏక్ హెడ్ మాకే నామ్' అభియాన్ లో మొక్కలు నాటే కార్యక్రమం

అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్



ఊట్కూర్ మండల కేంద్రంలో ఎర్గట్ పల్లి గ్రామంలో మంగళవారం మేర యువ భారత్ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ' ఏక్ పెడ్ మాకే నామ్'అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంగన్వాడీ ఆవరణలో మొక్కలు నాటారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కవిత. ప్రోగం కో ఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ ప్రతి ఒకరు మీ స్వంత స్థలంలో మీ పొలలో నటాలీ. ప్రతి ఒకరు మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగస్వాములు అవుతారు.అని తెలిపారు...

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం కుట్ర బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి. మాజీ ఎంపీపీ....

### టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వై కుమార్ గౌడ్.



అక్షర విజేత: రఘునాథ్ పల్లి :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎంపీపీ భారత రాష్ట్ర సమితి స్టేషన్ గణపురం నియోజకవర్గ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు రఘునాథపల్లి మండలం నుండి వివిధ వాహనాల్లో వై కుమార్ నాయకత్వంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీలకు అన్యాయం జరుగుతుందనే భవనతో బిఆర్ఎస్ ధర్నా చేపట్టిందన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తేనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసేందుకు చేసే కుట్రేనని ఆయన విమర్శించరు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి మాజీ ఎంపిటిసి గవాని నాగేశ్వరరావు, బండి కుమార్,ముప్పిడి సాంబ,పెరబోయిన పరుశరామ్, బాల్నే పరుశరామ్,తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్‌లో మొక్కల నాటిన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా...



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమరం భీం ఆసిఫాబాద్ గ్రంథాలయ ఆవరణలో వనమహోత్సవం సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పాల్గొన్నారు పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

## కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాకు ఆసిఫాబాద్ జిల్లా అధికారుల ఘన స్వాగతం

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-



కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ కు కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా మంగళవారం చేరుకున్నారు రెబ్బెన మండలం గోలేటిలోని సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాకు జిల్లా పోలీసులు పోలీసులు వందనం స్వీకరించారు అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దీత్రే, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు

## ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల చెందిన అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం నిన్న జరిగినటువంటి ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయినటువంటి విద్యార్థులను మంగళవారం ఉదయం 10 గంటలకు ఆసుపత్రిలో పరామర్శించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ పరామర్శించారు వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న విద్యార్థులందరినీ మన కుటుంబ సభ్యులుగా భావించి అక్కడ ఉన్నటువంటి ఇన్చార్జి హెడ్మాస్టర్ పనిచేసే సిబ్బంది వాళ్ళు జాగ్రత్త వహిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని తెలిపారు మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జల్దా భాస్కర్, నేరేడు గోమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిలక రాజు బిక్కు, చిత్రాల నాగేంద్ర, రఘు, రాజమురీ శ్రీకాంత్, తదితరులు పరామర్శించారు.

## ఆకట్టుకున్న స్వదేశీ హస్త శిల్ప్ కళా మేలా



అక్షర విజేత, తాండూరు



వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా స్టాల్స్ ని తాండూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని స్వదేశీ హస్త శిల్ప్ కళా మేలా ఇంచార్జ్ ప్రదీప్ తెలిపారు.
సోమవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హస్త శిల్ప్ కళా మేళలో నూతన స్టాల్స్ ని ఏర్పాటు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.... దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తయారైన వివిధ రకాల హస్తకళ వస్తువులని ఈ స్టాళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్గడ్, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖ హస్తకళ వస్తువులను స్టాళ్లలో ఏర్పాటు చేశామన్నారు. తాండూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 3 వరకు ఈ మేళా కొనసాగుతుందన్నారు. 25 స్టాల్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి వస్తువుపై స్పెషల్ ఆఫర్ ను ఇస్తున్నామన్నారు. ప్రజలందరికీ అనువైన ధరలో హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఏర్పాటు చేశామన్నారు. పాత కంచి పట్టు, బనారస్, గద్వాల్, వెంకటగిరి స్వచ్ఛమైన జరీ చీరలను రూ. 500 నుండి రూ. 10వేల వరకు కొనడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. పీహెచ్14యాలాల02: తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో స్వదేశీ హస్త శిల్ప్ కళా మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# సంక్షేమ అభివృద్ధి పనులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### ఇన్చార్జి మంత్రి డి.అనసూయ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నసంక్షేమ, అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారి పట్ల కఠిన చర్యలుతప్పవని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ధనసరి అనసూయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, ఇందిరమ్మఇల్లు, భూభారతి, తాగు సాగునీరు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయం, శిశు మహిళా సంక్షేమం, పరిశుభ్రత పచ్చదనం (వన మహోత్సవం) ఇతర అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఇన్చార్జి మంత్రి డి.అనసూయ ( సీతక్క), ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాదులు సోకకుండా గట్టి చర్యలు తీసుకుని జిల్లాలో ఎక్కడైనా అంటువ్యాధులు సోకితే వెంటనే అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగూ ప్రజలకు సూచన సలహాలు చేయాలని సూచించారు. వర్ష కాలంలో అంటువ్యాధులు సోకాకుండా తాగునీటి కొరత ఏర్పడకుండా వాటర్ ట్యాంక్ లు శుద్ధిచేసి, డ్రైనేజీలు వెంట వెంటనే క్లీన్ చేస్తూ, దోమల నివారణ ఎక్కడైనా వ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహణ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పలు అభివృద్ధి పనులపై మంజూరైన, టెండర్ల వివరాలను తెలపాలన్నారు. నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు గోదావరి జలాలు, అమృత్ 1, అమృత్ టు2, పారిశుధ్యం, రోడ్, డ్రైనేజ్, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి భవనాలను త్వరలో నిర్మిస్తాం శిశు మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ఇంద్రమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకన సరఫరా చేయాలని దాని సరైన పద్ధతిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎవరికి ఇబ్బంది రాకుండా రవాణా చేయాలన్నారు. వ్యవసాయానికి విత్తనాలు ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీ కాంతారావు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం. పంచాయత్ రాజ్ , ఇఎన్సీ కనక రత్నం, జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఇన్ ఛార్జి మంత్రి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసిందని జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్(బాలికలు)లో జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ ముఖ్య అతిథులుగా పాల్గొని చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభమైందని, ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి భారీగా నిధుల వరద

**-పలు అభివృద్ధి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు..**
**-ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి..**



**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు.చర్లపల్లిడివిజన్‌లోనిచిన్నచర్లపల్లి లోసీసీరోడ్డునిర్మాణానికిరూ.1.30కోట్లు.చర్లపల్లిడివిజన్‌లోనిమీనాక్షినగర్,ఆఫీసర్సాలనీ,నాగార్జుననగర్‌లో సీసీరోడ్డునిర్మాణానికిరూ.1.51కోట్లుచర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు.సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనేనిధులవిడుదలపరమేశ్వర్‌రెడ్డిఉప్పల్నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కేదక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమంవేగంగాజరుగుతుందన్నారు.చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి కాలనీ వాసులకు అంద చేశారు.కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నగర్ కాలనీ,నాగార్జున నగర్,చిన్న చెర్లపల్లి,పెద్ద చెర్లపల్లి,ఆఫీసర్స్ కాలనీ,బిన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొసుపల్లి ప్రతాప్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

స్థానిక సంస్థల ఎన్నికలలోవిజయమే లక్ష్యంగా కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉంటూ పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొసుపల్లి ప్రతాప్ కార్యకర్తలకు సూచించారు. అదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ బూత్ కమిటీ ఆ పై స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కొంగరకలాన్ లోని కల్వకొలు లక్ష్మి దేవమ్మ పంక్షన్ హల్ లో సోమవారం రాత్రి నిర్వహించారు. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు గజ్జల నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని పేర్కొన్న ఆయన ప్రజల పక్షంగా ఉన్న బీజేపీ కి ఆదరణ పెరుగుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జండా ఎగరడం ఖాయమని అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో బీజేపీ కి బలమైన నాయకత్వం కార్యకర్తల బలం ఉందని త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు గుర్తించి ప్రజల పక్షాన పోరాడాలని సూచించారు. ఇంకా బీజేపీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పొట్టి రాములు, పండల లక్ష్మీపతి గౌడ్, ఉడుతల అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, రవి చందర్ గుప్తా, శివ, వినయ్, హరి శంకర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలన

**పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలి**
**మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు బిస్మిట్ వరకు కంప్లీట్ చేసిన మంగి నర్సింలు ఇల్లును మంగళవారం రోజు మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి మండల ఎంపీడీవో అశోక్ కుమార్,ఏఈ విశాఖతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,ఇందిరమ్మ ఇంటి పనులు పూర్తిచేసిన ప్రతి ఒక్కరికి మొదటి విడత నిధులు మంజూరు చేయాలని మండల ఎంపీడీవో అశోక్ కుమార్ ఏఈ విశాఖను కోరారు.ఎంపీడీవో సానుకూలంగా స్పందించి పనులు పూర్తిచేసిన వారికి త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు.ప్రతి నెల మొదటి సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,నర్సింలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంపిణీలో డీలర్‌ల పాత్ర భేష్

**పౌర సరఫరాల శాఖ సంయుక్త కమీషనర్**
**మనోహర్ కుమార్ రాథోడ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మూడు నెలలకు గాను రేషన్ ను ఒకే మారు ఇవ్వడంలో రేషన్ డీలర్లు గణనీయమైన పాత్ర పోషించారని పౌర సరఫరాల శాఖ సంయుక్త కమీషనర్ మనోహర్ కుమార్ రాథోడ్ డీలర్ ల పాత్ర ను ప్రస్తుతించారు. మంగళవారం ఆయన రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్లు సంఘం అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠంతో పాటు రాష్ట్ర నాయకులు ఎన్ రాజు లు సోమాజిగూడ సివిల్ సప్లై భవన్ లో కలసి పలు విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా జె సి ఎమ్ కె రాథోడ్ మాట్లాడుతూ డీలర్ ల డిమాండ్ లను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రేషన్ కమీషన్ తదితర అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రేషన్ డీలర్లు సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి ప్రజా పంపిణీ ని విజయ వంతం చేశారని రాథోడ్ అన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఘనంగా మహిళ శక్తి సంబరాలు.
- 38 కోట్ల 80 లక్షల విలువగల చెక్కులను పంపిణీ.
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.
- మహిళలకు ఇకనుండి 10 లక్షల లోన్ భీమా
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.





అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రంలోనీ ఆర్ జి గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కనివిని ఎరుగని రీతిలో జరిగాయి.జిల్లా నలుమూలల నుంచి మహిళలు అశేషంగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి మేఘారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని అన్నారు..ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు.ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించిందని.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు.అందించలేకపోయిందన్నారు.తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు వచ్చాయని ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు.లిప్రతి జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసింది అన్నారు.వనపర్తి జిల్లాలో సైతం మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉందని త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు.500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఎవరికైనా రానివారికి నెల రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 5 లక్షల రూపాయల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు.జిల్లాలో 2 మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా పెట్రోల్ బంకులు నిర్వహించి వాటి ద్వారా లబ్ధి చేకూర్చడానికి పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశామని మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇకనుండి ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల బీమా ఇవ్వడం.జరుగుతుందన్నారు.అదేవిధంగా లోన్ భీమా సైతం కల్పించడం జరిగింది.లోన్ తీసుకున్న మహిళా చనిపోతే లోన్ మాఫీ.అవుతుందన్నార

రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురుచూస్తున్న మహిళలకు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి జిల్లాలో 5350 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ఇప్పుడు మంజూరైన వారందరూ ఇల్లు కట్టుకుంటే గృహప్రవేశానికి సారీ, పంచేతో గృహప్రవేశానికి వస్తానని ఎమ్మెల్యే మహిళలకు చెప్పారు.ఇప్పుడు మంజూరు కానీ వారికి మలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.గతంలో లాక సంవత్సరాల ఎదురు చూడకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పెళ్లి అయిన రెండు నెలల్లోనే అందజేయడం జరుగుతుందన్నారు.పేద కుటుంబాల్లో పెళ్లి జరిగితే తులం బంగారం, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్లు వంటి కొన్ని హామీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సైతం త్వరలోనే తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఒక కుటుంబం బాగుండాలంటే ఆ కుటుంబంలో మహిళ విద్యావంతురాలు, ఆర్థిక స్వావలంబన పొంది ఉండాలన్నారు.లిబి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వస్తె రుణాలు ఇచ్చి ప్రోత్సహించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.వ్యాపారాలు చేసేందుకు నైపుణ్య శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా మహిళా సమాఖ్యలకు, మండల మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు ఉండేందుకు మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు 50 వేల ఏకరూప దుస్తులను మహిళా సంఘ సభ్యుల ద్వారానే కుట్టించడం జరిగిందన్నారు.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తె ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025- 26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు.మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 16,10,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

-నిమ్స్‌లో మోకాలి శస్త్ర చికిత్స కోసం కారేపల్లి మండల వాసులకు రూ. 6లక్షలు మంజూరు.

అక్షర విజేత ఖమ్మం:



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరుకానున్న గవర్నర్

భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సిపి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఈనెల 18న డిచ్ పల్లిలో చేపట్టనున్న తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ విచ్చేస్తున్న సందర్భంగా వర్సిటీలో చేపట్టనున్న కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా గవర్నర్ జిష్ణు దేవ్ పర్యటన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సిపి సాయి చైతన్య పర్యవేక్షించారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లను వర్సిటీ వైస్ ఛాన్సలర్ తో కలిసి పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం డిచిపల్లి 7వ బెటాలియన్ లో గెస్ట్ హౌస్ లోని బందొబస్ట్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరితో పాటు వర్సిటీ వారి సిబ్బంది, 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణల, అసిస్టెంట్ కమాండెంట్ కె.పి. సత్యనారాయణ, డిచ్పల్లి సిఐ వినోద్, ఎస్సై షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్లు వెంటనే పెంచాలి

ఆగస్టు 13న లక్షలాది మందితో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వృద్ధులు వితంతువులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళల సభలో, వికలాంగుల పెన్షన్ 6000 కు మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచాలని కండరాల బలహీనత తో బాధపడుతున్న వారికి పదిహేను వేలు పెంచాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు ఆగస్టు 13న హైదరాబాద్ నగరంలో జరగబోయే మహాధర్నను విజయవంతం చేసుకోవడంలో భాగంగా మంగళవారం వికారాబాద్ బిల్లా కేంద్రంలోని సత్య భారతి కళ్యాణ మండపంలో సన్నహాక సదస్సు కు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకంటే ముందు వికలాంగుల పెన్షన్ను 6000 పెంచుతామని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 పెంచుతామని, కండరాలతో బాధపడుతున్న వారికి పదిహేను వేల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 20 నెలలు గడిచిన బడ్జెట్ లేదని, నిధులు లేవని,సాకులు చెబుతూ తప్పించుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎవరికి అవసరం లేని అందాల పోటీ నిర్వహించడానికి నిధులు ఉంటాయి ఇతర కార్యక్రమాలకు నిధులు ఉంటాయి కానీ చేయిత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా మూడు నాలుగు సంవత్సరాల నుండి భర్తలు చనిపోయిన వితంతువులకు వృద్ధులకు కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఇంకను దాటవేస్తుందనీఅన్నారు. దాదాపుగా వారికి ఇవ్వాల్సిన 20వేల కోట్ల రూపాయలు విలువ చేసే పెన్షన్లను ఇవ్వకుండా తప్పించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న సందర్భంగా ఎంఆర్పిఎస్ కచ్చితంగా వారందరినీ కూడగట్టుకొని ఆగస్టు 13న లక్షలాది మందితో మహా ధర్నా ప్రదర్శనను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి అర్హులందరికీ పెన్షన్ సాధించి పెడతామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు .గతంలో బియ్యం పథకం కోసం నాలుగు కిలోల నుండి ప్రతి మనిషికి ఆరు కిలోలు వచ్చే విధంగా ఉద్యమించిన ఘనత ఎమ్మార్పిఎస్ ది అని, గతంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్స్ ఉద్యమించి పెంచినవే అని గుర్తు చేస్తూ కచ్చితంగా చేయూత పెన్షన్ల పెంపుదల కొత్త పెన్షన్లు మూడు సంవత్సరాలు నుంచి పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, జిల్లా ఇన్చార్జి ప్రశాంత్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, చేయూత పెన్షన్ల జిల్లా కమిటీ అధ్యక్షురాలు మంజుల,మహిళా నాయకురాలు పద్మమ్మ పుష్ప, సునీత ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జంగయ్య బి వెంకటయ్య రాజు గౌడ్ సుభాని జనార్ధన్ జర్నమ్మ మల్లికార్జున్ మంజుల పుష్ప రాణి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా- సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ

అక్షర విజేత, చొప్పదండి



పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలిమికుంటలో గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు . రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, అనుమల్ల సత్యం, గుంటి స్వరూప, గోస్కుల కొమురెల్లి, కొట్టె చందు, నూనె చందు, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, చిల్ల ఐలయ్య, పెరుక శ్రీనివాస్, బండారి రాజేశ్, నూనె శేఖర్, జహంగీర్, బండారి అఖిల్, వడ్లూరి నాగరాజు, రాజ్ కుమార్, చొక్కల్ల లక్ష్మణ్, గుర్రం చిన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ అని ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆచారంగా సాగుతోందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లావణ్య, గౌతమి, సంధ్యారాణి, మినాక్షి, శిరిష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలతో మంత్రి తుమ్మల సమావేశం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం నందు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 311 సహకార సంఘాల అధ్యక్షులు, సిఇఓ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదేవిధంగా సహకార బ్యాంకు అధ్యక్షులు రవీందర్ రావు, నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల డీసీసీబీ ల అధ్యక్షులు పాల్గొన్నారు.



## లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న గుమ్మడి

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు గుమ్మడి మధుసూదన్ రాజు అయినా జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించరు. లక్ష్మి నరసింహస్వామి దర్శించుకోవడం చాలా అదృష్టంగా ఉందన్నారు అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లురి లక్ష్మణ కుమార్ కలిశారు ఈ సందర్భంగా మధుసూదన్ రాజు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరతతో అల్లాడుతున్న నాగారం ప్రజలు

**సకాలంలో నీటి సరఫరా చేయాలి- ముప్పు శ్రీనివాసరెడ్డి..**

**అక్షర విజేత,కీసర నాగారం:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి లో నీ హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం బ్రహ్మ రెడ్డి కి నాగారం మున్సిపాలిటీకి చెందిన అన్ని కాలనీలకి దినం తప్పించి దినం వాటర్ సప్లై ఇవ్వాలని కోరిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగారంలో కొన్ని కాలనీలకు 6 రోజులకు ఒకసారి వాటర్ రావడం జరుగుతుందని, వాటర్ కొరత ఎక్కువైం దని డిజిఎం బ్రహ్మారెడ్డి కి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ , నాగారం మాజీ కౌన్సిలర్స్ వెంకట్ రెడ్డి ,హరిబాబు , సుమిత్ర సురేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , మాజేటి వేణుగోపాల్ పాల్గొనడం జరిగింది.



# ప్రతి ఒక్క అధికారి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

- -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- -ప్రభుత్వ కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- -ప్రభుత్వ సిబ్బందికి తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు.
- -క్యాంటీన్ లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్
- -సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.





**అక్షర విజేత ఖమ్మం:ః-**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.

క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఇందిర మహిళా శక్తి సంబరాలు

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**ఇన్ ఛార్జి మంత్రి ధనసరి అనసూయ**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్యమని రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఇన్ చార్జి మంత్రి ధనసరి అనసూయ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి సంబరాల్లో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. సంబరాల్లో భాగంగా అక్షర లక్ష్మి కార్యక్రమం ద్వారా సంఘాల్లో సభ్యులుగా ఉన్న ప్రతి మహిళకూ కనీస విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అదనంగా, మహిళా సంఘాల్లో భాగముకాని కొత్త మహిళలను చేర్చి, కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని, ప్రతి సంఘ సభ్యురాలికి జీవిత భీమా తప్పనిసరిగా ఉండాలని సూచించడంతో పాటు, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే మహిళలకు రూ 1లక్ష రుణ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులని చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రభుత్వం నుండి మహిళలకు మహిళా సమైక్య ద్వారా పెట్రోల్ బంకులు, ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యతను ఐకేపీ మహిళా సంఘాలకే అప్పగించడం ద్వారా స్వయం ఉపాధికి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రైవేట్ సంస్థలకు అవసరమైన యూనిఫాంలను కుట్టే పనులను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లు కేటాయించి మహిళలకు పెద్దపీట వేశారు. వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కారు గ్రామీణ మహిళాభివృద్ధికి, ఇందిరా మహిళా శక్తి పథకం మహిళకు ఒక వరం లాంటిది అన్నారు.

# గ్రామాలను భూమిని అడవిని నీటిని కార్పొరేట్లకు అప్పచెప్పే కుట్రే జీ.ఓ.నెంబర్ 49

**టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఫారెస్ట్‌ను రద్దు చేయాలి**
**కరపత్రాల విడుదల**
**భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ఆదివాసిలను మరియు ఇతర పేదలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49 ని 2025 మే 30న మోడీ సర్కార్ కు తలవంచి రేవంత్ సర్కార్ తీసుకు వచ్చింది, ఈ జీఓ అమలయితే కుమురం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుంది కావున వెంటనే ఈ జీఓ 49 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు ఆసిఫాబాద్ మండలం మనిక్ గూడ గ్రామంలో కరపత్రాల విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ జీఓ 49 తడోబా అందేరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్ ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ నెంబర్ 49కి కుమురం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించకుండా స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుండా పీసా చట్టం అమలు చేయకుండా జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు పులుల సంరక్షణ అడవుల సంరక్షణ పేరుతో ఖాళీ చేయించి ప్రభుత్వ అడుగుని కార్పొరేట్ కంపెనీలకు అప్పుచెప్పి ఆదివాసులను ఇతర పేదలను అడవులకి ఊరికి భూమికి దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుతున్నాయి దానికి నిదర్శనమే జీఓ నెంబర్ 49 తీసుకురావడం దీన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది ఆదివాసులను నిరుపేద ప్రజలను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గేడం టీకానంద్ సిపిఎం పార్టీ ఆసిఫాబాద్ మండల కన్వీనర్ గొడిసెల కార్తీక్ మరియు ప్రజలు మడవి చందు ఆత్రం జైతూ రాము భీము లచ్చు బాయ్ తదితరులు పాల్గొన్నారు

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో వైభవంగా బోనాల ఉత్సవాలు

- వర్షాలు సమృద్ధిగా కురిసి జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సిపి సాయి చైతన్యలు



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

ప్రతి ఆషాడమాసం లో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ లోని శ్రీశ్రీశ్రీ నవదుర్గ మాత ఆలయంలో టీఎన్జీవోస్ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సిపి సాయి చైతన్య లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా, ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా సుభిక్షంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. టీఎన్జీవోస్ వారు ప్రతి సంవత్సరం నవదుర్గ మాత ఆలయంలో బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని,అమ్మవారి దయతో వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, ఎలాంటి అవరోధాలు లేకుండా, సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని కోరారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్ కులమతాలకు అతీతంగా అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేయడంతో పాటు మహా అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు అన్నీ కూడా చాలా బ్రహ్మాండంగా జరిగినవని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి, అదేవిధంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి, అదేవిధంగా కమిషనర్ ఆఫ్ పోలీసు సాయి చైతన్యకి,ముఖ్యంగా ఈ రోజు ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడానికి ప్రతినిత్యం నా వెన్నంటి ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర ఉద్యోగుల ప్రతినిధి, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్, టి ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్న కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి మహిళలు ప్రధాన కారణమని వారికి కూడా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, నూడా చైర్మన్ కేశవేణు,టిఎన్జీవో సెక్రటరీ నేతి కుంట శేఖర్, మహిళలు ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబుదాబీ దేశంలో గుండెపోటుతో మామడ మండల వాసి మృతి



అక్షరవిజేత మామడ:

మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ (46) అబుదాబి దేశంలో గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం నాలుగు పైసలు సంపాదించాలన్న ఆశతో గత కొన్ని నెలల క్రితం గల్ఫ్ దేశం వెళ్లాడు. కంపెనీలో పనిచేస్తుండగా ఒకసారి కుప్పకూలడంతో గమనించిన తోటి మిత్రులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేదు. దీంతో ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. అబుదాబిలో ఉన్న మిత్రులు, హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు, శవాన్ని స్వగ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందరిని చిరునవ్వుతో పలకరించే శ్రీనివాస్ అనంత లోకాలకు వెళ్లడంతో మిత్రులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

# టిఎన్ జిఓస్ బోనాల ఉత్సవంలో పాల్గొన్న సిపి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

టిఎన్ జీఓస్ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఆవరణలో ప్రతి యేటా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న బోనాల పండగ ఉత్సవంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య విచ్చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. బోనాలు అనేవి మన తెలంగాణ సాంస్కృతిక, సాంప్రదాయానికి నిదర్శనమని, మనం అమ్మవారికి పెట్టేటువంటి నైవేద్యం ఎంతో పవిత్రతతో కలిగినదని, అమ్మవారు మన ప్రజలందరినీ ఆశీర్వదించాలని అందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్...
- సిరిసిల్లలో "మోదీ గిఫ్ట్" పేరుతో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...
- చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాన్ని...
- పేద కుటుంబం నుండి ఈ స్థాయికి చేరుకున్నా...
- ఇకపై ప్రతి ఏటా సైకిళ్లను పంపిణీ చేస్తా...
- త్వరలోనే ఎల్ కేజీ పిల్లలకు 'మోదీ కిట్స్' అందజేస్తా...
- సిరిసిల్లలో సైకిళ్ల పండుగ షురూ...
- హాజరైన కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు...
- విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన బండి సంజయ్...







అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డి లతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. విద్య, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు "మోదీ గిఫ్ట్" పేరిట 10 వ తరగతి చదివే బాలబాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిళ్ళు అందించామని అన్నారు. నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గుర్తెరిగినప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచించి ఈ స్థాయికి ఎదిగారని అన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూపి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో పని చేయాలని అన్నారు. 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైకిల్స్ పంపిణీ చేస్తున్నారని అన్నారు. చిన్న తనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్థులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డుపై జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఎస్.ఆర్. ట్రస్ట్ తరపున విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఎటువంటి కెరియర్ ఆప్షన్స్ ఉంటాయో తెలుసుకునేందుకు వీలుగా పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎంపీ మంచి సైకిల్స్ అందించారని, వర్షాకాలంలో రోడ్లు స్కిడ్ అధికంగా అవుతాయని, విద్యార్థులు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అనంతరం కాలేజ్ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో పలు కారణాల వలన విద్యుత్ అంతరాయం నేడు

అక్షర విజేత,కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ శాఖకు సంబంధించిన గాంధీనగర్ ఫీడర్ మరియు భారత్ రత్న ఫీడర్ లకు సంబంధించిన కాలనీలలో నేడు విద్యుత్తు అంతరాయం కలుగును కావున ప్రజలందరూ సహకరించగలరు. 16.07.2025 బుధవారం చెట్ల శాఖల కారణంగా కింది 11 కెవి ఫీడర్లపై బుధవారం ట్రిమ్మింగ్ %డ% ఎబి స్విచ్‌లు పిఎమ్‌ఐ వర్క్స్ కింద సరిదిద్దడం జరుగుతుంది కావున అందరు సహకరించాలి. లిస్రఫరా ప్రభావిత ప్రాంతాలు:-లింగాద్రి నగర్, మాధి రెడ్డి మల్లా రెడ్డి కాలనీ, బివిఆర్ ఎన్క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భవాని నగర్, శివానంద పూరి కాలనీలిసరఫరా ప్రభావిత ప్రాంతాలు:-ఈశాన్ గార్డెన్, ఆర్‌జికె వై-జంక్షన్, ఎన్‌జిఆర్ కాలనీ, విఆర్‌ఆర్ ఫేజ్ 1 %డ% 2, ఇందిరమ్మ కాలనీ, కెవిఆర్ వాటర్ ప్లాంట్ బ్యాక్ సైడ్, విఆర్‌ఆర్ హోమ్స్, పద్మజ ఎన్క్లేవ్, సెయింట్ ఆద్రా స్కూల్, లక్ష్మి గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజి నగర్, పల్లగార్, పల్లగార్ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్లు, కెవిఆర్ టౌన్‌షిప్, అరుంధతీలోనీ, ప్రజ సాయి గార్డెన్ రోడ్, రామా కృష్ణ నగర్, సంతోష్ నగర్, బసవేశ్ కంపెనీ, లక్ష్మి నగర్, బలహీనమైన విభాగం కాలనీ %డ% ఏరియా. ఏ ఈ ఎ. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని పేర్కొన్నారు.

# నల్లబెల్లి దొంగలు హల్చల్ వైన్ షాప్‌లో రాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడుతున్నారు



అక్షర విజేత నల్లబెల్లి

ఈ మధ్య దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. ఇండ్లు, నగల షాపులు, ఏటీఎంలు, బ్యాంకులు, ఇలా దేనిని వదలడం లేదు. దొరికిన కాడికి దోచుకు వెళ్తున్నారు. లేటెస్ట్ గా నల్లబెల్లిలో అర్ధరాత్రి వైన్ షాప్ కు కన్నం వేసి దొంగలు అందిన కాడికి చోరీకి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని తిరుమల వైన్ షాప్ లో సోమవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. గుర్తుతెలియని దొంగలు వైన్ షాప్ వెంటిలేటర్ ద్వారా లోపలికి ప్రవేశించి షాపు కౌంటర్లో డబ్బులతో పాటు విలువైన మద్యం బాటిల్లు పట్టుకెళ్లారు. సుమారు లక్ష 65000 దొంగలు ఇచ్చారు.వైన్ షాప్ వెంటిలేటర్ కిటికీల కెళ్ళి లోపలికి దూరి కౌంటర్ లోని నగదు డబ్బులు ఎత్తుకెళ్లారు. రాత్రి షాపు మూసే సమయానికి తాళాలు వేసి వెళ్లిపోయామని.. మళ్లీ ఉదయం వచ్చి చూసేసరికి వెంటిలేటర్ కిటికీ పగిలి ఉండడం గమనించిన వైన్ షాప్ సిబ్బంది వెంటనే యజమానికి, పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు వచ్చి దర్యాప్తు చేస్తామంటూ, దొంగలను పట్టుకుంటామంటు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో హౌజింగ్ ఏ. ఈ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసే విధంగా ఏ. ఈ లు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని వారిని ఒప్పించి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలన్నారు. ఇప్పుడు మంజూరు పత్రం పొంది ఎంత చెప్పిన ఇల్లు నిర్మించుకోవడానికి ఇష్టపడకుంటే వారి నుండి కారణాలతో సహా లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని, వారి పేర్లు రద్దు చేశాక ఇక భవిష్యత్తులోనూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదన్నారు. ఇదే విషయాన్ని లబ్ధిదారులకు సైతం వివరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక ఇబ్బందులు రాకుండా లబ్ధిదారుని తరపున ఏ. ఈ లు ఆన్లైన్ లో లాగిన్ అయి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించాలని సూచించారు అర్హత లేనివారికి ఎవరికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉంటే వివరాలు తీసుకొని ఇవ్వాలని హౌసింగ్ పి.డి ను ఆదేశించారు. సంబంధిత వార్డు ఆఫీసర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మంజూరు అయిన ఇళ్లను గ్రౌండింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. హౌజింగ్ విఠోభ, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య చింతకాని మండల సెక్రెటరీగా నారపోగు హేమ ఎన్నిక



**అక్షర విజేత చింతకాని:**

చింతకాని మండలం సిపిఐ కార్యాలయంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య చింతకాని మండలం మూడో మహాసభ కామ్రేడ్ గంగపురపు విజయకుమార్ భవనంలో జరిగినది. మండలంలోని వివిధ గ్రామాల సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొ దుమూరు మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ మండల సెక్రటరీగా కార్యకర్తల కార్యకర్తల హర్షద్వానాల మధ్య ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌కు మరోసారి భారీగా నిధులు

**-వివిధ అభివృద్ధి పనులకు రూ.5.76 కోట్లు మంజూరు..**
**-ఫలించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి కృషి..**



**అక్షర విజేత, కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా సర్కిల్‌కు భారీగా నిధులు మంజూరు అయ్యాయి.పలురకాలఅభివృద్ధిపనులకురూ.5,76,00,000,అక్షరాల ఐదు కోట్ల డెబ్బై ఆరు లక్షలు నిధులు వచ్చాయి. దీంతోనే అర్థం చేసుకోవచ్చు సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం పట్ల చూపుతున్న ప్రత్యేక దృషి. మరోవైపు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డిగారి కృషి ఫలితం కూడా ఉంది. వీరిద్దరి కారణంగానే ఉప్పల్ నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.కోట్ల నిధులు వస్తున్నాయి.కాప్రా సర్కిల్‌కు మంజూరైన నిధులు, పనుల వివరాలులికాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటికలో అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షలు.కాప్రా డివిజన్‌లో కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడలలో సీసీరోడ్డునిర్మాణపనులకు రూ.49.50లక్షలు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో శ్రీరామానగర్, అణుపురం కాలనీలలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.13 లక్షలు.నాచారం డివిజన్‌లోని శుభం క్లాసిక్ అపార్టుమెంటు, కార్తికేయనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు.చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు.చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికిరూ.1.51కోట్లుచర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు.

# భూ వివాదంలో వ్యక్తిపై దాడి...

**కాంగ్రెస్ నాయకునిపై అట్రాసిటీ కేసు నమోదు.!**
**ఎస్సై మధుకర్ రెడ్డి.!!**

**అక్షర విజేత, శివంపేట.**



భూ వివాదంలో దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన జంగం స్వామి భూమిని అదే గ్రామానికి చెందిన భావన గారి శ్రీనివాస్ కబ్జా చేసి, పొలంలో నాటు వేసిన శ్రీనివాస్ ని నా పొలంలో నాటు ఎందుకు వేశావని ప్రశ్నించగా జంగం స్వామిని కులం పేరుతో బూతు మాటలు తిట్టి కట్టెలతో దాడి చేసి, రక్తం వచ్చే విధంగా దాడి చేశారని జంగం స్వామి ఫిర్యాదు మేరకు భావనగారి శ్రీనివాస్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఇదే భూమిలో మరొకరిపై కేసు నమోదు దొంతి గ్రామంలో భూ వివాదంలో దాడి చేశారని దొంతి గ్రామం చెందిన భావన గారి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివశంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్కంటి కనకయ్య

**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ 3వార్డుకు చెందిన అరునోజీ రామస్వామి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను లక్ష్మి పౌండేషన్ ఛైర్మన్ మరియు బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య ముదిరాజ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు 3వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు ఎలా వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు ఎలా శ్రీనివాస్,బి ఆర్ ఎస్ యూత్ నాయకులు కాటు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

- సీసీ కెమెరాల ఏర్పాటుకు భాగస్వాములు కావాలి
- శాంతి భద్రతల పరిరక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ
- కల్పించడం కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాదు అడిషనల్ డీసీపీ(అడ్మిన్) బసవ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం ఏసీపీ నిజామాబాదు రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణ లో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ఐదవ టౌన్ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో (110 పోలీస్ సిబ్బంది )కలిసి శాంతినగర్, హస్మి కాలనీ, ముజాయిద్ నగర్ కాలనీ ప్రాంతం లో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. ఈ తనిఖీలలో 62 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, 1 కారు సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీ కాలనీలలో ప్రజలందరి భాగస్వామ్యంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు ఉన్నచోట ఎలాంటి నేరం చేయడానికి అయినా భయపడతారని, సీసీ కెమెరాలు 24 గంటలు నిరంతరం రక్షణగా ఉంటాయని తెలిపారు. నేరా నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని కావున ప్రజలందరూ సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ప్రతిదీ సీసీ కెమెరా లో నిక్షిప్తమై ఉండడం వలన ఏదైనా నేరం జరిగినప్పుడు నిజా నిజాలను గుర్తించడానికి మరియు నిందితులను గుర్తించడం సులభం అవుతుందని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇల్లు అద్దెకొరకు మీ దగ్గరకు వస్తే వారి పూర్తి వివరాలు అడిగి వారి వద్ద నుండి ఆధార్ కార్డ్ తీసుకోవాలి ఏమైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం లో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ??ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు గాని స్థానిక పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

# ఉత్తమ సొసైటీగా ఎంపికైన శివంపేట పిఎసిఎస్.!

**ప్రోత్సాహకంగా 316000/- చెక్కునుచైర్మన్ కు అందజేత.!!**



**అక్షర విజేత,శివంపేట.**

హైదరాబాదులో ని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌పి ఓ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శివంపేట్ ప్రాథమిక సహకార సంఘానికి 316000 లు చెక్కును తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ రావు చేతుల మీదుగా శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, హత్నూర పిఎసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి, సోమక్కపేట్ పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ పిఎసిఎస్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 రిజర్వేషన్ కోసం

**ఆందోళన ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఇంద్రపార్క్ ధర్నా**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ స్థాయిలో ఆందోళన చేపట్టింది. పార్లమెంటులో ఈ అంశంపై ప్రత్యేక బిల్లు పెట్టాలని కేంద్రాన్ని కోరుతూ, ఈ ఉద్యమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల జనాభా శాతాన్ని బట్టి రిజర్వేషన్లు ఇవ్వాలని, ఇది సామాజిక న్యాయం కోసం అవసరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇంద్రపార్క్ ధర్నా చౌక్ బీసీ నినాదాలతో మార్మోగింది. ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించడంతో, ఉద్యమం మరింత ఉధృతం కానుంది.ధర్నాలో డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, కోమటి బాలరాజ్, శ్రీశైలం చారి, బుర్రి యాదగిరి, మక్కల సత్యనారాయణ, పిట్ల రాజు ముదిరాజ్, మట్టి శ్రీనివాస్, కుమ్మరి బాలరాజ్, రాజు గౌడ్ నాగేష్, ప్రవీణ్ మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మినీ స్టేడియం సందర్శన

**జిల్లా యువజన క్రీడల అధికారి జంగపల్లి వెంకట నర్సయ్య**



**అక్షర విజేత గజ్వేల్:**

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం రోజు గజ్వేల్ మినీ స్టేడియంను జిల్లా యువజన క్రీడల అధికారి జంగపల్లి వెంకట నర్సయ్య సందర్శించారు. మినీ స్టేడియం లోని క్రీడా మౌలిక సదుపాయాలు పరిశీలించనైనది అని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా న్యూ స్పోర్ట్స్ పాలసీలు, క్రీడాకారులను ప్రోత్సహించడం కాదు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా జిల్లా క్రీడల విద్యాధికా రి జంగపల్లి వెంకట నరసయ్య తెలిపారు.న్యూ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు కోచ్ లను నియామకం మరియు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ఆయన చెప్పారు.స్పోర్ట్స్ రిజర్వేషన్ లు పక్కాగా అమలుపరచుటకు గాని ప్రణాళికలు సిద్ధచేసినట్లు ఆయన పేర్కొన్నారు. క్రితంలో సీఎం కప్పులో పాల్గొన్న వారికి స్పోర్ట్స్ రిజర్వేషన్ లేనట్లుగా ఈ ఏడు సీయ%శీ% కప్ లో పాల్గొని రాణించిన వారికి రిజర్వేషన్ కల్పిస్తున్నట్లుగా ఆయన చెప్పారు. గజ్వేల్ లో నీ క్రీడ వసతులను 20 ఎకరాల స్థల పరిశీలన చేసినట్టుగా ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ లోని మిని స్టేడియం మైదానంలో కాంపౌండ్ వాల్ నిర్మాణం తో పాటు మరిన్ని క్రీడా వసతులు ఏర్పాటు చేసినట్లయితే రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలు ఫుట్బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గణేష్ ,బ్యాడ్మింటన్ శ్రీనివాస్ వర్మ, వాలీబాల్ సంతోష్,ఫుట్బాల్ కోచ్ నర్సింలు, ఫిజికల్ డైరెక్టర్ నగేష్, చక్రపాణి, క్రీడా శాఖ సిబ్బంది పండరి రాజు, అర్జున్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభయ హస్తం కాలనీలో బోనాల పండుగ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ నగరంలోని 17వ డివిజన్ అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అభయహస్తం కాలనీలో మంగళవారం బోనాల పండగ ఘనంగా నిర్వహించారు, కాలనీ ప్రజలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్, అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ద్యారంగుల కృష్ణ లు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మ వారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు, ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే అభయ హస్తం కాలనీ నీ మోడల్ కాలనీగా మార్చేందుకు కృషి జరుగుతుందని, అది త్వరగా నెరవేరాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, భాస్కర్, మంజుల, కల్పన, కొమురయ్య, రామచందర్, కుటుంబ సభ్యులతో అభయ హస్తం కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్...**
**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్...**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సిసిఏల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వోరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధాబైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**మెడికల్ షాప్ నిర్వాహకులకు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరిక**
**మైనర్ బాలికకు గర్భస్రావం కావడానికి మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు**



**అక్షర విజేత, వేములవాడ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మెడికల్ షాప్ నిర్వాహకులకు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరించారు. మైనర్ బాలికకు గర్భస్రావం (అబార్షన్) అయ్యేలా మందులు విక్రయించిన మెడికల్ షాప్ యజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఎస్పి తెలిపిన వివరాల ప్రకారం ఓ మైనర్ బాలికను సిరిసిల్ల కు చెందిన ఓ యువకుడు ప్రేమ, పెళ్లి పేరుతో మైనర్ బాలికను శారీరకంగా వాడుకోగా అట్టి బాలిక గర్భం దాల్చింది. గర్భం పోవడానికి సిరిసిల్ల పట్టణానికి చెందిన గీతాంజలి మెడికల్ షాప్ యజమాని నల్లా శంకర్ ను ఆశ్రయించి ఒక మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇవ్వమని అడగగా, గీతాంజలి షాప్ ఓనర్ చట్ట వ్యతిరేకంగా ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భం పోవడానికి మందులను ఇచ్చాడు. అట్టి మందులను వేసుకున్న మైనర్ బాలికకు గర్భ స్రావం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి గతంలో అనగా మే 30 న అట్టి యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా మైనర్ బాలికకు గర్భం పోవడానికి మందులు ఇచ్చిన గీతాంజలి మెడికల్ షాప్ ఓనర్ నల్ల శంకర్ ను ఈనెల 12న రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పిస్క్రిప్షన్ లేకుండా మరియు చట్టానికి వ్యతిరేకంగా మెడికల్ షాప్ నిర్వాహకులు ఎవరైనా మందులు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందులు విక్రయిస్తున్న తరుణంలో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే వారినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు సంఘం ఒక రోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరంలో ప్రసంగం





**అక్షర విజేత ఖమ్మం:-**

ఐక్యత, క్రమశిక్షణ,పట్టుదల, కార్యదీక్షతో ముందుకు సాగితే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభసభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఇందుకుగాను మనమందరం మరింత ఐకమత్యంతో ఇతర కులాల వారితో స్నేహంగా,పరస్పర సహకారంతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుద్దామని పిలుపునిచ్చారు.మున్నూరుకాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యాన మంగళవారం ఒకరోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరం ఏర్పాటైంది.హైదరాబాద్ చందానగర్ లోని సుప్రజా హొటల్ లో జరిగిన ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అధ్యక్షత వహించగా,ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలకు దిశానిర్దేశం చేశారు.మన సంఘంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారున్నారని,అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా జరిగాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున మూడేళ్ల వరకు అటువైపుగా ఆలోచించకుండా సంఘం బలోపేతానికి, అభ్యున్నతికి పని చేద్దామన్నారు.పదవుల కోసం కాకుండా పని చేయడంపైనే దృష్టి సారించవలసిందిగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు.దేశవ్యాప్తంగా జనగణన,కులగణన జరిగిన తర్వాత చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్స్ మహిళలతో పాటుగా అమలు కావడం అనివార్యమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.ఆ ఫలాలను అందిపుచ్చుకునేందుకు మనమందరం సంసిద్ధంగా ఉండాలన్నారు.మన సంఘం అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్,రౌతు కనకయ్యల నేతృత్వంలో భారత రాజ్యాంగం మాదిరిగా మంచి విధి విధానాలను రూపొందించుకున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు. నాగార్జునసాగర్ లో జరిగిన రెండు రోజుల శిక్షణా శిబిరం గురించి తెలుగు రాష్ట్రాలలో గొప్ప చర్చకు దారితీసిందని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.ఇదేవిధమైన శిక్షణా శిబిరాలు మున్ముందు మరిన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ శిబిరంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్,రౌతు కనకయ్య, సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్,ప్రముఖ కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ తదితర ప్రముఖులు మాట్లాడారు. కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు గాలి అనిల్ కుమార్, మీసాల చంద్రయ్య,సత్తు మల్లేష్, సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు డాక్టర్ జే.ఎన్.వెంకట్,చల్లా హరిశంకర్,బుక్కా వేణుగోపాల్,మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క,బత్తుల సిద్దేశ్వర్, లవంగాల అనిల్,వాసాల వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహాన్ని, స్థలాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి విముక్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు,సుప్రజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తూడి ప్రవీణ్,జూలూరు గౌరీశంకర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా “జై తెలంగాణ జైజై తెలంగాణ”,”జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు”,”వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి”అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## రోడ్లు అభివృద్ధి చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేలు మంత్రి కోమటి రెడ్డికి వినతి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాలలో ఆర్ అండ్ బి పరిధిలోని పలు రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. పెరిగిన ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్, డబుల్ రోడ్ నుండి ఫోర్ లేన్ రోడ్లుగా విస్తరణ చేపట్టాలని వారు మంత్రిని కోరారు. సుమారు 383 కోట్ల పనులకు సంబంధించిన ప్రపోజల్స్ ఈ సందర్భంగా మంత్రికి అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సంబంధిత పనులు మంజూరుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీకే ప్రజల పట్టం

**పీసీసీ కార్యవర్గ సభ్యుడు నర్సింహా రెడ్డి**

**అక్షరవిజేత,దేవరకొండ**



ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు మరింత మంది బాధితులు బయట పడుతున్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలతో పాటు వారికి సన్నిహితంగా ఉన్న నేతల ఫోన్లు టాప్ చేసినట్లు సిట్ అధికారుల విచారణలో తేలింది. మాజీ మంత్రి కే. జానారెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు అత్యంత కీలకమైన వ్యక్తులుగా పేరు పొందిన నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి, పీ సీ సీ కార్యవర్గ సభ్యుడు జాలే నర్సింహా రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులు ఆయనను మంగళవారం జూబ్లిహిల్స్ లోని సిట్ కార్యాలయానికి పిలిపించారు. ఎప్పుడెప్పుడు ఆయన ఫోన్లు టాప్ అయ్యాయి, దానివల్ల ఆయన ఎదుర్కొన్న ఇబ్బందుల్ని గురించి వాంగ్మూలం సేకరించారు. ఈ సందర్భంగా జాలే నర్సింహా రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం అనేక తప్పుడు పనులు చేసిందని ఫోన్ ట్యాపింగ్ ద్వారా తమలాంటి వారిని వెంటాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీ నియోజకవర్గమైన దేవరకొండలో తాము పార్టీ కోసం పనిచేస్తున్నామని కక్ష్యతో అనుక్షణం నిఘా పెట్టారని, ప్రచారం కోసం వెళ్తున్నా అడ్డంకులు కల్పించారన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని పేర్కొన్నారు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు




**అక్షరవిజేత,దేవరకొండ**

నిన్న జరిగినటువంటి ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయినటువంటి విద్యార్థులను ఉదయం 10 గంటలకు ఆసుపత్రిలో పరామర్శించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ పరామర్శించారు వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న విద్యార్థులందరినీ మన కుటుంబ సభ్యులుగా భావించి అక్కడ ఉన్నటు వంటి ఇన్చార్జి హెడ్మాస్టర్ పనిచేసే సిబ్బంది వాళ్ళు జాగ్రత్త వహిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని తెలిపారు మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జల్దా భాస్కర్, నేరేడు గోమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ల ఆంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిలక రాజు బిక్కు, చిత్రాల నాగేంద్ర, రఘు, రాజమురీ శ్రీకాంత్, తదితరులు పరామర్శించారు.

## బోనాలకు ముస్తాబవుతున్న తిరుమలగిరి ఆలయాలు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**




సికింద్రాబాద్ బోనాల జాతర తర్వాత అత్యంత ప్రాచుర్యం పొందిన తిరుమలగిరిలో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. అమ్మవారి ఆలయాల నిర్వహణ కోసం ఇప్పటికే నిధులు కేటాయించగా, జూలై 16, 17 తేదీల్లో జరిగే రెండు రోజుల బోనాల జాతరకు ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరిస్తున్నారు. తిరుమలగిరి లాల్ బజార్, గన్‌రాక్, పెద్ద కమెలా, చిన్న కమెలా తదితర ఆలయాల్లో రంగులు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com